సాధారణ మొక్క-బాహ్య స్వరూపం

వేరు

1. పుష్పించే మొక్కల్లోని భాగాలు ?

జ. 1) వేరు వ్యవస్థ 2) కాండ వ్యవస్థ

2. నేలలో ఉండే మొక్కలోని భాగాన్నేమంటారు?

జ. వేరు

3. గురుత్వాకర్షణకు అనుకూల దిశలో భూమిలోకి పెరిగే భాగం?

జ. వేరు

4. నేలలో నిటారుగా పెరిగే వేరునేమంటారు?

జ. తల్లివేరు

5. తల్లి వేరు నుంచి అడ్డంగా, ఏటవాలుగా ప్రక్కకు పెరిగే చిన్న వేర్లనేమంటారు?

జ. ప్రక్క వేర్లు

6. ప్రక్క వేర్ల నుంచి పెరిగే చిన్నవేర్లు?

జ. పిల్ల వేర్లు

7. కాండం దిగువ నుంచి ఒకే చోట ఏర్పడే అనేక వేర్లు?

జ. అబ్బురపు వేర్లు లేదా గుబురు వేళ్లు లేదా పీచు వేర్లు

8. ద్విదళబీజ మొక్కల్లో ఉన్న వేరు వ్యవస్థ ?

జ. తల్లి వేరు వ్యవస్థ

9. ఏకదళ బీజ మొక్కల్లో ఉన్న వేరు వ్యవస్థ ?

జ. అబ్బురపు వేరు వ్యవస్థ

10. మొక్కను నేలలో స్థిరంగా పాతుకుని ఉండేటట్లు చేసే మొక్క భాగం?

జ. వేరు

11. నీటిని, నీటిలో కరిగిన లవణాలను, నేల నుంచి గ్రహించి కాండం ద్వారా ఆకులకు అందజేసే భాగం?

జ. వేరు

12. వేర్లలో ఆహారాన్ని నిలువ చేసే మొక్కలకు ఉదాహరణ?

జ. క్యారట్, ముల్లంగి, చీమదుంప, చిలగడ దుంప

13. ఆధారాన్నిచ్చే ఊడవేళ్లకు ఉదాహరణ?

జ. మర్రి చెట్టు

14. వేరు తొడుగును ఏర్పరచే విభాజ్య కణజాలం ?

జ. కాలిప్ట్రోజన్

15. కొత్త విధులను నిర్వర్తించడానికి వేరులో జరిగే నిర్మాణాత్మక మార్పులనేమంటారు?

జ. వేరు రూపాంతరాలు

16. వృక్షోపజీవుల్లో ఉండే వేర్లు?

జ. అంటు వేర్లు, వెలామిన్ వేర్లు

17. వృక్షోపజీవికి ఆధారాన్నిస్తూ, నీరు, ఖనిజ లవణాలను పాక్షికంగా గ్రహించే వేళ్లు?

జ. అంటు వేళ్లు

18. ఆహార సంశ్లేషణకు కిరణజన్య సంయోగ క్రియ జరిపే వేర్లనేమంటారు?

జ. కిరణజన్య సంయోగ క్రియ జరిపే వేర్లు

19. వృక్షోపజీవి వేళ్లకు ఉదాహరణ?

జ. వాండా, ఒబరేనియా

20. పరాన్న జీవుల్లో రూపాంతరం చెందిన వేర్లనేమంటారు?

జ. హాస్టోరియమ్‌లు

21. సంపూర్ణ కాండ పరాన్న జీవి?

జ. కస్క్యూటా

22. సంపూర్ణ మూల పరాన్న జీవులు?

జ. ఒరబాంకి, రఫ్లీషియా, బెలనోఫోరా

23. పాక్షిక కాండ పరాన్న జీవి?

జ. కస్సీథా, విస్కమ్, లొరాంథస్

24. పాక్షిక మూల పరాన్న జీవి?

జ. స్ట్రైగా

25. మాంగ్రూవ్ మొక్కల్లో భూమ్యాకర్షణకు వ్యతిరేకంగా పెరిగే పార్శ్వవేర్లనేమంటారు?

జ. శ్వాసవేర్లు

26. శ్వాసవేర్లకు ఉదాహరణ?

జ. అవిసీనియా, రైజోపొర

27. కాండానికి అదనపు స్థిరత్వాన్నిచ్చే వేర్లనేమంటారు?

జ. యాంత్రిక వేర్లు

28. కాండం కింది కణుపుల నుంచి వాయుగతంగా వెలువడి మొక్కకు ఆధారాన్నిచ్చే వేర్లు?

జ. ఊతవేళ్లు. ఉదాహరణ: జియామేస్, సోర్గమ్

29. కాండం నుంచి అదనంగా వృద్ధి చెందే అబ్బురపు వేళ్లనేమంటారు?

జ. ఊడవేళ్లు. ఉదాహరణ: ఫైకస్

30. సంతులనం జరిపే వేళ్లకు ఉదాహరణ?

జ. పిస్టియా, ఐకార్నియా

31. మొక్కల వేర్లలో శిలీంధ్రాలు సహజీవనం చేస్తూ ఉంటే వాటిని ఏమంటారు?

జ. శిలీంధ్ర మూలాలు లేదా మైకోరైజల్ వేర్లు, ఉదాహరణ: మోనోట్రోపా, పైనస్

32. వేరు వ్యవస్థ ఉండని మొక్కలు?

జ. యుట్రిక్యులేరియా, సిరటో ఫిల్లమ్

33. వెలామిన్ అనే ప్రత్యేకజాలం ఏ వేర్లలో ఉంటుంది?

జ. వృక్షోపజీవి వేళ్లు

34. వృక్షోప జీవులు ఎక్కువగా ఏ కుటుంబంలో ఉంటాయి?

జ. ఆర్కిడేసి

35. మైకోరైజాలో మొక్కకు, శిలీంధ్రానికి మధ్య ఉండే సంబంధం?

జ. సహజీవనం

36. పత్రపు వేర్లను కలిగి ఉన్న మొక్క?

జ. బ్రయోఫిల్లం

37. ఓ మొక్క వేరొక మొక్కపై పెరుగుతూ స్వతంత్ర జీవనం జరిపే స్థితిని ఏమంటారు?

జ. వృక్షోపజీవనం

38. పైపర్ బీటిల్‌లో ఎగబాకే వేళ్లు కన్పించే ప్రాంతం?

జ. కణుపులు